కథానిక :

# కలిసివచ్చిన సంబంధం

ఎ. ఎస్. రామారావు

"ఇలా మళ్లా మనం కల్సుకోవడం విచిత్రంగా లేదూ?" అంది సుందరి నవ్వుతూ.

సుందరి నవ్వుతో నేనూ నవ్వు కలప లేకుండా ఉండలేకపోయేను.

నిజానికి మేం కల్సుకున్న పరిస్థితులూ; విడిపోయిన సంఘటనలూ; మళ్లా తిరిగి కల్సుకున్న పరిస్థితులూ చాలా విచిత్రంగానే జరిగాయి.

ప్రతి ఒక్క వ్యక్తికీ జీవితంలో కొన్ని సంఘటనలు తారసిల్లుతాయి. తద్వారా కొన్ని అనుభవాలనీ; అనుభూతుల్నీ పొందుతాడు. కాని, అందరి జీవితాల్లో సరిగ్గా ఒకే విధమైన సంఘటనలు జరక్కపోవచ్చు; ఒకే రకమైన అనుభూతులు పొందకనూ పోవచ్చు. అయినా, ఈ సంఘటనలకూ, అనుభూతులకూ సామ్యం ఉండడం అసహజం కాబోదు. అలాటి సంఘటనలు మరచిపోదామన్నా మరువలేనివి. ఆ అనుభవాలూ అట్టివే. నా జీవితంలో జరిగిన అలాటి ఒక్క సంఘటననూ, తద్వారా నేను పొందిన అనుభూతినీ మీకు చెప్పడానికి పూనుకుంటున్నాను. ఇది మీకు కల్పితంగా తోచవచ్చును గాని, కథకుల కథలకు ముడిసరుకు సాధారణంగా ఎక్కడో జరిగినదో, ఎప్పుడో కన్నదో, విన్నదో ఒక్క సంఘటన ముఖ్యమని ప్రతి ఒక్కరూ జ్ఞాపకం ఉంచుకోవాలి.

ఇది జరిగి అప్పుడే పాతిక సంవత్సరాలైంది. అప్పటికింకా నేను కాలేజీలో చదువుకుంటూండే వాణ్ణి. వివాహం కూడా కాలేదు. యవ్వనపు పొంగులో ఆనాడు నేను చేసిన చిలిపి పనులు, ఈనాడు ఏకాంతంగా కూర్చుని ఆలోచించుకున్న కొద్దీ ఆనాటి నా తగహా 'అదోలా' అనిపించినా, ఆనాడు నా కవన్నీ ఏదో ఘనకార్యాల్లా తోచడం ఆశ్చర్యం కాదు.

రోజూ నేను ఆ సిద్ధగుండా కాలేజీకి వెళ్తుండడం, అదే వేళకు హైస్కూలు నుంచి ఆ వీధిలోనుండే సుందరి ఇంటికి పోతుండడం జరిగేది. అనుకోకుండానే ఆ రోడ్డుమీద మేం ఒకరికొకరం ఎక్కడో చోట ఎదురయ్యే వాళ్ళం. ఇది ఆనాటి మా నిత్య కార్యక్రమాలలో ఒక సామాన్యమైన విషయమే అయినా, ఎందుకో అందులో ఒక ప్రత్యేకత అవుపించేది.

సుందరి నిజంగా సుందరే! అప్పుడే యవ్వనం రూపులు తీర్చి దిద్దుకుంటున్న సుందరి స్వరూపం నన్నెందుకో యిట్టే ఆకర్షించింది. సుందరి కళ్ళల్లో చిలిపితనం, పసిడి వన్నెను మరపించే సుందరి దేహకాంతి, గుండ్రని చక్కనైన ముఖం, ఎప్పుడూ చిరునవ్వులు నాట్యంచేసే ఆ పెదాలు, మందగమన మయూరిలా ఆ నడక నన్ను సమ్మోహితుణ్ణి చేసేవి. ఏ ఒక్కరోజు మా దిన చర్యలో అలవాటు తప్పినా ఆ రోజంతా ఏ పనీ చేయడానికి తోచేదికాదు. మళ్లా సుందరి దర్శనమైతేనే కాని, దిగులు పోయేది కాదు. ఆమెకోసం; చల్లని ఒక్క చూపుకోసం; చిరునవ్వుకోసం ప్రతి నిత్యం నేనెంతో తహతహ లాడేవాణ్ణి. అయితేనేం? నేను కనిపించేసరికి సుందరి ముకుళించుకు పోయేది సిగ్గుతో. సిగ్గుతో ఎర్రబారిన సుందరి ముఖారవిందానికి గులాబి రంగును దిద్దుకున్న బుగ్గల సింత సోయగాన్ని అలంకరించుకొని మరింత అందంగా అవుపించేది. ఆ సమయంలో ఎంత ప్రయత్నించినా ఒక్కడుగు ముందుకు వెయ్యలేకపోయే వాణ్ణి. దేవకన్య దివినుండి భువికి వచ్చి నట్లనిపించేది-ఆమె సుందర స్వరూపాన్ని చూస్తున్న కొద్దీ. ఆమె అందాన్ని ఎంతగా ఆరాధించేవాణ్ణో - ఆమెను అంతగా ఏడిపించాలనీ బుద్ధి పుట్టేది. నేనంటే ఆమె ఇష్టపడేలా చేసుకోవాలనీ; ఇంకా ఇంకా ఏమేమో అనుకునేవాణ్ణి. నా ప్రవర్తనను కనిపెట్టిన స్నేహితులు కొందరు నన్ను హెచ్చరించినా ఎందుకో ఖాతరు చెయ్యాలనిపించేది కాదు. ఎలాగయినా సుందరితో పరిచయం చేసుకోవాలనీ; ఆమెతో ఏమేమో మాట్లాడాలనీ ఏవేవో ఆనందానుభూతులు పొందాలనీ తహతహలాడే వాణ్ణి.

మేమిద్దరం ఒకరికొకరు సన్నిహితుల్ము కావడానికి జరిగిన సంఘటన కూడా చాలా చిత్రమైందే! అది తల్చుకుంటే

ఇప్పటికీ నాకు నవ్వు పుట్టు కొస్తుం-టుంది.

ఒకరోజు— 1

క్రొత్తగా నాన్న కొనిచ్చిన సైకిలు మెల్లగా నడుపుకుంటూ కాలేజీకి వెళ్తున్నాను. మొదటి రెండు పీరియడ్లు లీజరు కావడం చేత కాలేజీకి ఆలస్యంగా బయలుదేరవలసి వచ్చింది. సాధారణ పరిస్థితుల్లో ఆ వేళకు సుందరి ఇంట్లో వుంటుంది. అందువేత ఆనాడు నాకు సుందరి దర్శనం కాదనీ మనస్సులో దిగులున్నా-అంతకంటె ఏం చెయ్యగలను?

కాలేజీకి పోవాలంటే సుందరి వాళ్ళుంటున్న వీధిలోంచి వెళ్ళడం నా అలవాట్లలో ఒకటి. రోడ్డుమీద తారసిల్లకపోయినా, వాళ్ళింటి గుమ్మంలో నైనా కనిపించదా అనే ఆశ నాలో పిసమంత ఉండడంతో మెల్లగా సైకిలు త్రొక్కుకుంటూ వెళ్తున్నాను.

మిట్ట మధ్యాహ్నం కావడంతో రోడ్డంతా నిర్మానుష్యంగా వుంది. పైగా - ఎండా కాలం ప్రవేశించడంతో ఎండ తీక్షణంగా, వేడిగా వుంది. అయినా నే నివేవీ లెక్క చేసే స్థితిలో లేను. నా మనసు, దృష్టి అంతా సుందరి మీదే లగ్నమై వుంది.

ఆనాడు నా అదృష్టమేమో చెప్ప లేను కాని, సరిగ్గా అదే వేళకు సుందరి ఎక్కణ్ణుంచో ఒంటరిగా వస్తోంది. బహుశా ఏ స్నేహితురాలి ఇంటి నుంచో అయి వుంటుంది. రోడ్డుమీద ఎక్కడా జన సంచారం లేదు మిట్ట మధ్యాహ్నం కావడంచేత. నాలో పురుషత్వం, రసికత్వం ఒక్కసారిగా విజృంభించేయి. సుందరిని ఏడిపించటానికి మంచి అదను దొరికిందనుకున్నాను. అలాటి అవకాశాన్ని జాగవిడుచుకోరాదని నిశ్చయించుకున్నాను. నా రాకను దూరం నుంచే పసి గట్టిన సుందరి 'నిద్రభంగి'లా ముకుళించుకుపోయి ఒక ప్రక్కగా నడవడం ప్రారంభించింది. ఆమె పరిస్థితికి నాలో నేనే నవ్వుకున్నాను. ఆమె నడచి వస్తున్న దిశకే సైకిలు త్రిప్పాను. మేమిద్దరం ఒకరికొకరు దగ్గరయ్యాం. సుందరి సైకిలును తప్పుకోడానికి ప్రయత్నించింది. కాని, నేను అటే సైకిలు మళ్ళించాను. మళ్ళా ఇటు తప్పుకో బోయింది. కాని, వీలు చిక్కలేదు. సైకిలు ముందు చక్రం సుందరిని ఢీకొంది. ఆమె చేతిలోని పుస్తకాలు చిందరవందరగా నేల రాలేయి. ఏదో మహా ఘనకార్యం చేసిన వాడిలా ఈల కొట్టాను. సుందరి అచేతనంగా నిల్చుండి పోయింది. ఆమె ముఖం కోపంతో ఎర్రబారి ఎంతో అందంగా అవుపించింది.

నావల్ల ఏమీ తప్పు లేనట్టుగా 'సారీ!' అన్నాను సుందరిని మరింతగా ఏడిపించాలనే ఉద్దేశంతో. వెంటనే సైకిలు దిగి క్రిందపడ్డ పుస్తకాలన్నిటినీ సర్ది పెట్టి సుందరి చేతికందించాను. నేనిచ్చిన పుస్తకాలను ఎడంచేత్తో అందుకుని కుడి చేత్తో 'ఫెడీ' మని నా ఎడమ చెంపను పలకరించి 'సారీ' అంది.

ఒక్క క్షణం—

మా నాలుగు కళ్ళూ కలిశాయి.

సుందరి కళ్ళల్లో నీళ్ళు నిలిచినట్లు మసకగా అవుపించింది.

'మసకగా' అని ఎందుకన్నానంటే సుందరి 'చేతిసాఫు' నసాళానికి అందుకొని నా కళ్ళు బైర్లు కమ్మాయి కనుక.

సుందరి విసవిసా నడిచిపోయింది.

అంతవరకూ నన్ను నేను తెల్సుకో లేకపోయేను. సుందరిని గురించి తెలుసుకోవడానికి కూడా ప్రయత్నించలేదు.

అప్పుడు. అనిపించింది సుందరి కేవలం సుందరే కాదని - అన్ని రసాలను ఒక్క మూసలో కాచి వడపోసి ఆస్వాదించిన స్త్రీమూర్తి'యని. స్త్రీగా ఆమె కుండవల్సిన బాహ్య లక్షణాలేకాక; అవసర సమయాలలో భారత నారికి ఉండాల్సిన వీర, రౌద్ర, సాహస కృత్యాది లక్షణాలన్నీ ఆమె అంతర్యంలో ఉన్నాయనీ అప్పటికి గాని అవగతం కాలేదు.

నన్నూ, నా పరిస్థితినీ ఎవ్వరైనా చూస్తున్నారేమోనని చుట్టూరా చూసేను. కాని, రోడ్డుమీద ఎక్కడా జన సంచారం లేకపోవడంతో కాస్త కుదుట పడ్డాను. సుందరి నన్నలా-అందులోనూ నడిరోడ్డుమీద - శిక్షించినందుకు ఆమె అంటే నా కెందుకో ద్వేషం, పగా కలగలేదు. పైగా-ఆమెమీద నా కంతకు ముందున్న అభిమానం మరింతగా పెరిగింది. అందుకు కారణం 'ఇది' అని చెప్పలేను కాని - ఒక్కొక్క వ్యక్తిని మనం ప్రప్రథమంగా ప్రత్యక్ష పరిచయం చేసుకున్నప్పుడు-ఆ ఎదుటి వ్యక్తియందు ఆ క్షణంలో మనం ఏర్పరచుకునే నిశ్చితాభిప్రాయాల వంటిదే ఇదని.

ఒక్కసారి చెంప తడుముకుని సైకిలెక్కి కాలేజీకి పోయేను.

ఆనాడు క్లాసులో ఏ ఏ పాఠాలు చెప్పేరో నేనేమీ వినలేదు. వినాలని బుద్ధి కూడా పుట్టలేదు. ప్రతిక్షణం సుందరే ప్రత్యక్షం కాసాగింది. ఆ మధ్యాహ్నం జరిగిన సంఘటనే మనసులో మెదిలింది. తలుచుకున్న కొద్దీ సుందరి అంటే ఒక విధమైన భావం కలుగసాగింది, సుందరి సరసనలేని జీవితం వృధా అనిపించింది. సుందరిని ఎలా అయినా నా దానినిగా చేసుకోవాలనిపించింది. ఈ ఆలోచనలతోనే కాలేజీ వదలగానే ఇంటిముఖం పట్టాను. పార్కుకు రమ్మని మిత్రులెంత బల

వంతం చేసినా—ఆనాడు ఎక్కడికీ వెళ్లాలనిపించలేదు; ఏపనీ చెయ్యాలనిపించలేదు.

సరిగ్గా సుందరివాళ్ళ ఇంటిముందుకొచ్చేసరికి, ఆ ఇంట్లోంచి పదేళ్ళ పిల్లవాడొకడు పరుగెత్తుకుంటూ వచ్చి సైకిలుకు అడ్డుగా నిల్చోటంతో సైకిలుకు బ్రేకు వెయ్యక తప్పిందికాదు.

“ఏమండీ! అక్కయ్య మిమ్మల్ని రమ్మంటోంది” అన్నాడు ముద్దుగా ఆ పిల్లవాడు.

ఆ పిల్లవాడు సుందరి తమ్ముడేనని వాడి రూపే చెబుతుంది. ఆ రోజు మధ్యాహ్నం జరిగిన సంఘటన ఇంట్లో చెప్పే వుంటుందనుకున్నాను. ఇంట్లోకి రమ్మని పిలిచి మళ్ళా ఏం ప్రమాదం తెచ్చి పెడుతుందోనని భయమేసిన మాట వాస్తవం. తప్పించుకుపోతే తప్పు నాదే నని వాళ్లు నిర్ధారణ చేసుకోడానికికూడా ఆస్కారం వుంటుంది. పైగా, పిరికి వాడిలా పరిగెత్తుకుపోతే సుందరి నన్ను గురించి చాలా తక్కువగా భావించుకోవచ్చును. నాలో మగతనానికి ఏదో అవమానం ఆపాదించబడ్డట్టు ఫీలయ్యాను. ఏమైనా సరే ధైర్యంగా నిలబడాలనీ, పరిస్థితుల్ని అనుకూలంలోకి తెచ్చుకోవాలనీ నిశ్చయించుకున్నాను. ఎక్కడ లేని బలాన్నీ, ధైర్యాన్నీ కూడ గట్టుకుని సైకిలు దిగి పిల్లవాడి వెంబడే ఇంట్లోకి నడిచాను.

సుందరి వాళ్ళ ఇల్లు ఎంతో చిన్నదే అయినా ఎంతో శుభ్రంగా, చూడ ముచ్చటగా వుంది. ఎవరో ప్రత్యేకించి శ్రద్ధ తీసుకుంటేనే తప్ప అలంకరణలూ అవీ అలా తీర్చి దిద్దినట్లుండవు. బహుశా సుందరే అంత సుందరంగా అలంకరించి వుంటుందనుకున్నాను.

ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది. ఎవరూ ఇంట్లో వున్నట్లు లేదు. నన్నాహ్వానించడానికి సుందరే ఎదురొచ్చింది.

“నాన్నా, అమ్మా స్నేహితుల ఇంటికి వెళ్లారు. కాసేపట్లో వస్తారు. అలా కూర్చోండి” అంటూ నాకో కుర్చీ చూపించింది. నేనో కుర్చీలో కూర్చున్నాక, ఆమె మరో కుర్చీలో కూర్చుంది. ఆమె తమ్ముడు అక్కగారి ప్రక్కన చేరి వింతగా నా వంక చూస్తూ నిలుచున్నాడు.

నేను భావించినట్లు సుందరి ముఖంలో కోపమూ, ద్వేషమూ లేకపోగా, సహజంగా ఆమె ముఖంలో వుండాల్సిన సిగ్గూ, బిడియం కూడా మచ్చుకైనా కానరావడం లేదు. పైగా ఆమె లేత హృదయంలో పొంగుతున్న బాధ, వ్యధ ముఖంలోనూ, కళ్ళలోనూ ప్రస్ఫుటంగా గోచరిస్తున్నాయి.

“నన్ను క్షమించండి. పొరపాటున కోపంలో ఒళ్లు తెలియక చెయ్యి చేసుకున్నాను” అంది ప్రాధేయ పడుతున్నట్లుగా.

సుందరి మాటలు నాకు ధైర్యాన్ని కలుగజేశాయి.

“దానికేం? పొరపాట్లు మానవులకు సహజగుణం. ఇప్పటికైనా నా వాస్తవాన్ని గ్రహించి మళ్ళీ నాతో మాట్లాడటం మెచ్చుకోదగ్గది.” విశాల హృదయంగల వాడిలా అన్నాను.

కాని, నా మాటలు ఆమెకు సంతృప్తి నివ్వలేదు.

“అలా అనకండి. క్షమించా ననండి. నాకేదైనా శిక్ష వెయ్యండి. అనుభవించడానికి సిద్ధంగా వున్నాను” అంటూ కళ్ళు నీళ్ళు పెట్టుకుంది. కడుపులోంచి పెల్లుబికి వస్తున్న దుఃఖాన్ని దిగమ్రింగడానికి వ్యర్థ ప్రయత్నం చేస్తోంది.

సుందరి పరిస్థితి నా హృదయాన్ని ద్రవింపజేసింది.

“అలా కళ్లనీళ్ళు పెట్టుకుంటారేం? క్షమించడానికేం జేశారని? మానవుడు మరొక మానవుణ్ణి శిక్షించడానికి శాస్త్రం ఒప్పుకోదు. పైగా మీరు ఏదో తప్పని చేసినట్లు భావించినట్లయితే, ఆ తప్పును మీరే తెల్సుకుని పశ్చాత్తాపం పొందడం కంటె వేరొక శిక్షను వెయ్యడానికి శిక్షాస్మృతి అంగీకరించదు” అన్నాను న్యాయాధికారిలా.

నా మాటల ధోరణికి, వాగ్ధాటికి ముగ్ధురాలైన సుందరి ముఖారవిందం ప్రశాంతమై తేజోవంతమైంది. సుందరి హృదయం తేలికయింది. “ఒక్క క్షణం వుండండి, కాఫీ తీసుకు వస్తా”నంటూ, ఎంత వద్దన్నా వినక ఇంట్లోకి వెళ్ళింది. దారుణంగా మారాయనుకున్న పరిణామాలు ఇంత సవ్యంగా పరిష్కృతమైనందుకు నేనెంతో ఆనందాన్ననుభవించాను. సుందరి అమాయకత్వం; నిష్కల్మషత్వం నన్నెంతగానో ఆకర్షించింది. ఆ ఆనందానుభూతిలో గడిచిన దినాలను నెమరు వేసుకుంటూ కూర్చున్నాను. ఇదేమీ అర్థంకాని సుందరి తమ్ముడు ఏదో నాటకాన్ని చూస్తున్నట్లు వింతగా చూసి అక్కతో కూడా ఇంట్లోకి పారిపోయాడు.

అయిదు నిముషాల్లో కప్పుల్లో కాఫీతో సహా తిరిగి ప్రత్యక్షమయింది సుందరి. ఆ సమయానికి సుందరి తల్లిదండ్రులు కూడా రావడం; వాళ్ళకు నన్ను పరిచయం చేయడం వంటివి యథాలాపంగా జరిగిపోయేయి.

ఇలా జరిగిన తొలి పరిచయం దినదిన ప్రవర్ధమానమై నేను ఆ ఇంట్లో ఒక వ్యక్తిగా సంచరించడానికి అవకాశం ఇచ్చింది. జీవితాంతం మేమిద్దరం కలిసి జీవించాలనే నాలోని ఆశలు చిగురించకముందే మళ్ళా కొన్ని అవాంతరాలు వచ్చిపడ్డాయి.

సుందరికి వాళ్ళ ఇంట్లో ఆమె తల్లిదండ్రులు ఎంతటి స్వేచ్ఛాస్వాతంత్ర్యాల నిచ్చారో, నాకు మా తల్లిదండ్రులు

అంతేటి స్వేచ్ఛను ఇవ్వలేక పోయేరు. మొదట్నుంచీ నాకు మా తల్లి దండ్రుల్ని ధిక్కరించి ముందుకు పోగలిగే ధైర్యం లేదు. అందుకు కారణం 'ఇది' అనీ చెప్పలేను కాని, నేను పుట్టి పెరుగుతున్న పరిస్థితులు ఆ నిర్ణీత పరిధిని దాటి సంచరించడానికి వీలు కలుగనివ్వడం లేదు.

సుందరితో, వాళ్ళ కుటుంబంతో నేను పెంచుకుంటున్న బాంధవ్యం ఆ నోటా ఆ నోటా ప్రాకి చివరకు మా నాన్న చెవుల్లో పడ్డంతో నాన్న మండి పడ్డాడు. తనకీ, తన వంశానికీ ఏదో అగౌరవం; అప్రతిష్ఠ తీసుకొస్తున్నానే తలపోశాడు. నన్నొక పోకిరీరాయుడి క్రింద జమకట్టేశాడు. వెంటనే, నా జీవితాన్ని బాగుచెయ్యాల్సిన బాధ్యత తనదే నంటూ; మొక్కయి వంగనిది మ్రానైన తరువాత ఒంగుతుందా అనే వేదాంతం చెబుతూ—ఆ ఏటితో నాకా ఊళ్ళో చదువుకు స్వస్తి వాక్యాలు, పలికి దూరంగా బొంబాయిలో ఉన్న చిన్నాన్న గారింట చదువుకు పంపించాడు. మా నాన్న మాటలు, చేతలూ నాకెంతో మనస్తాపాన్ని కలిగించాయి. సుందరిని వదలి వెళ్ళాల్సి వచ్చినందుకెంతో బాధపడ్డాను. కాని, ఏం చెయ్యలేని పరిస్థితి నాది. సర్కసులో జంతువులా నోరు మూసుకుని నాన్న చెప్పినట్లల్లా చెయ్యక తప్పింది కాదు.

బొంబాయి చేరాక కొంతకాలం నాకూ, సుందరికీ మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు నడిచేవి. ఆ తరువాత సుందరి సంగతి నాకు తెలియలేదు. కాలక్రమేణా క్రొత్త ప్రదేశంలో, క్రొత్త మనుషులతో నూతన జీవితానికి అలవాటు పడ్డ నేను కూడా సుందరిని గురించి తెల్సుకోడానికి ప్రయత్నించలేదు.

చదువు పూర్తి కావడంతోనే నా గురించి జీవితాంతం బాధ్యత వహించడానికి ఒక వ్యక్తిని సంపాదించిపెట్టి, తన బాధ్యత నా తోడనే కాక, ఈ లోకం తోడనే తీరిపోయినట్లు వెళ్ళిపోయేడు మా నాన్న. ఆటు తర్వాత మరి కొన్ని సంవత్సరాలవరకూ మనవడితో ముచ్చట్లన్నీ తీర్చుకుని, ఆ ముచ్చట్లన్నీ నాన్నకు నివేదించాలనో, లేక అక్కడా ఆయన కష్టసుఖాల్లో పాలు పంచుకోవాలనో-నాన్న దగ్గరికి వెళ్ళిపోయింది.

సంసార సాగరంలో పయనాన్ని ప్రారంభించిన నేను కనిపించని ఆ దరిని చేరుకోవడం కోసం అనేక ప్రయత్నాల్లో వుండడంతో గడిచిపోయిన దినాలూ, అనుభవాలూ జ్ఞాపకాల అడుగున పడిపోయేయి. నిత్యం సంసార సమస్యల్ని పరిష్కరించుకోవడంలో సతమతమౌతున్న నాకు వాటిని నెమరు వేసుకోడానికి కూడా అవకాశం దొరకలేదు. నన్ను మా నాన్న ప్రయోజకుణ్ణి చేసినట్టుగానే నా సంతానాన్ని నేను కూడా ప్రయోజకులుగా తీర్చిదిద్దాలనే ఉబలాటంలో వుండేవాణ్ణి. మా నాన్న నా కోసం సంపాదించి పెట్టి పోయిన స్థితి తోనూ, నేను చేస్తున్న ఉద్యోగం కూడా కొంత హాయిగా అయింది కావడం; నా భార్య కూడా నా అభిప్రాయాలకూ, అభిలాషలకూ అనుకూలవతి కావడంతో నా సంసారం సౌఖ్యవంతంగానే జరిగిపోయేది.

మా అదృష్టం కొద్దీ ప్రథమ సంతానమైన రఘు తెలివి తేటలు కలవాడే-ఏ ఏటి కాయేడు మంచి మార్కులతో ప్యాసవుతూ ఈ నాటికి గవర్నమెంటు స్కాలర్ షిప్పుతో విదేశాలకు పై చదువుకు వెళ్ళడం కంటె మేం సంతోషించ గలిగిందేముంటుంది?

అయితే, ఈ సంతోషం - ఆనందం ఎంతో కాలం వుండలేదు. తిరిగి చిన్న తుఫాను వచ్చింది.

ఉన్నట్టుండి ఒకనాడు రఘు నుంచి వుత్తరం వచ్చింది. ఆ వుత్తరం-తానక్కడే చదువుకుంటున్న ఒక భారతీయ యువతిని ప్రేమించినట్లు, త్వరలో పెళ్ళి కూడా చేసుకుంటున్నట్లూను, తమని ఆశీర్వదించాల్సిందిగా అర్థిస్తూ వ్రాసింది.

ఒక్కసారిగా అట్టడుగున పడిపోయిన జ్ఞాపకాలన్నీ తిరగ తోడుకొని కలసి వచ్చింది. నావలె ప్రయోజకుడౌతాడనుకున్న రఘు, చిన్ననాటి నావలె యౌవ్వనపు పొంగులో హద్దుమీరి ప్రవర్తిస్తున్నాడనిపించింది. ఆనాటి నావలె ఈనాడు రఘు ఎలా ప్రవర్తిస్తున్నాడో, వాడి భవిష్యత్తు కోసం ఆనాటి మా నాన్నవలె ఈనాడు నేనూ ప్రవర్తించక తప్పింది కాదు.

వెంటనే ఘాటైన పెద్ద వుత్తరం వ్రాశాను-వంశ మర్యాదనీ, నా గౌరవ ప్రతిష్ఠలనీ జ్ఞాపకం వుంచుకోమనీ. నా ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా ప్రవర్తిస్తే నా ఆస్తిలో చిల్లిగవ్వ కూడా ముట్టదని ఖండితంగా చెప్పేశాను.

అయితే, కాలం ఆనాటికీ, ఈనాటికీ ఎంతో మారిపోయింది. ఆనాడు నాన్నను నే నెదిరించలేకపోయేను కాని, ఈనాడు వాడు నా మాటల్ని కాదనగలిగేటంతటి వాడయ్యాడు. నే వ్రాసిన వుత్తరానికి సమాధానం వ్రాయలేదు. ఆ వుత్తరానికే కాదు, ఆ తర్వాత వ్రాసిన చాలా వుత్తరాలకి సమాధానం లేదు. నా రక్తాన్ని పంచుకుని పుట్టిన రఘు ఇంతటి వాడౌతాడని కలలో కూడా అనుకోలేదు. అయినా, ఏం చెయ్యగలను?

తిరిగి మళ్లా చాలా కాలానికి మరొక వుత్తరం వచ్చింది.

"ప్రియమైన నాన్నగారికి—

"నమస్సులు. క్షేమం. చాలా కాలానికి మళ్ళీ మీకు జాబు వ్రాస్తున్నాను.

ట్లుగా అతని కోసం ఎవరో ఇద్దరు పెద్ద మనుషులు వచ్చారు. వాళ్ళని చూడగానే రాజగోపాలం ఉపన్యాసం చటుక్కున ఆపేసి, "రండి, రండి. మీ కోసమే ఎదురు చూస్తూన్నాను. నేను తయారుగానే ఉన్నాను. చొక్కా తొడుగుకు రావడమే తరువాయి" అని లోపలికి పరుగెత్తాడు. ఆ పెద్ద మనుషులు నాకేసి, నేను వారికేసి తెల్లబోతూ చూస్తూ కూర్చున్నాం. ఇంతలో వారిలో ఒకాయనకు ఏమి తోచిందో "తమరికి రాజగోపాలరావు గారు ఏమవుతార"ని అడిగాడు. చెప్పాను. "మేము సంగీత సభలు జరుపుతున్నాం లెండి. రేపటి నుంచే ప్రారంభం. రాజగోపాలరావు గారు కూడా ఒక కార్యదర్శి మా సంఘానికి. ఇంకా కొన్ని చందాలు వసూలు చేయాలని ఇప్పుడు బయలు దేరుతున్నాం. మీరు కూడా ఒక పది రూపాయలకు—" అని రసీదు పుస్తకం నా ఎదుట పెట్టాడు ఆయన. నేను చాలా ఇరకాటంలో పడ్డాను. నాకు సంగీతం అంటే అభిమానమే కాని, ఏదో సభలకు పది రూపాయిలిచ్చేసేటంత అభిమానం మాత్రం లేదు. ఎలాగో ఐదు రూపాయిలిచ్చి ఒక దణ్ణం పెట్టాను. రాజగోపాలం తయారై వచ్చి, "మనం తర్వాత మాట్లాడుకుందాం" అని నాతో చెప్పి ఆ పెద్ద మనుషులతో కలిసి వెళ్ళిపోయాడు.

నేను ఐదు రూపాయిలిచ్చి జారిపోయానే అని బాధపడుతూ కొంత సేపు అలాగే కూర్చొని తరువాత లోపలికి వెళ్ళాను. "ఏమిటి వర్ధనీ, మీ ఆయన ఇంతగా మారిపోయాడేమిటి? ఇంత ఆవేశం, ఉత్సాహం ఎప్పుడూ చూడలేదే! భగవంతుడు కలలో కనిపించి గాని చెప్పలేదు కదా, సంగీత కళని ఉద్ధరించమని?" "అదే అన్నయ్యా, నాకూ బోధపడకుండా ఉంది. ఒకరోజు ప్రక్కవాళ్ళింటి రేడియోలో నుంచి ద్వారం వెంకటస్వామి నాయుడుగారి సంగీతం వచ్చింది. మీ బావ ఏ కళనున్నారో కాని కొంచెం ధ్యాసతో విన్నారు. ఆ వేళే కళ్ళు తెరిచానంటున్నారు ఆయన. కాని, నాకు మాత్రం నమ్మకం లేదు. ఎందుకంటే-అంతకు ముందు ఎన్నిసార్లు రేడియోనుంచి సంగీతం వినిపించలేదు? ఒకటి రెండు సార్లు పాట కచేరీలకు కూడా వచ్చారు ఆయన. అప్పుడెప్పుడు రాని మార్పు ఆ రోజునే ఎందుకొచ్చిందో నాకింకా అంతుపట్టడం లేదు" అంది వర్ధని, అపరాధ పరిశోధకుడిలా మొగం పెట్టి.

కాసేపు మా చెల్లెలడిగిన కుశల ప్రశ్నలన్నిటికీ జవాబులు చెప్పి ఇవతలకు వచ్చాను. ఏమీ తోచక కాసేపు ఇంటి ఆయనతో కబుర్లు చెబుదామని వెళ్ళాను. ఆయన పంచె కట్టి, చుట్ట కాలుస్తూ, "ఏమండీ బాబూ, ఆ అమెరికా వాడేమంటున్నాడు? ఆ క్రుశ్చేవ్ ఏమంటున్నాడు?" అంటూ ప్రశ్నలు వేసి, తరువాత లోకల్ రాజకీయాలలోకి దిగి [illegible] కబుర్లు చాలా సరదాగా చెప్తూ ఉంటాడు. నేను వెళ్ళి పలకరించాను. ఆయన నాకేసి ఒకసారి చూసి [illegible] ముభావంగా "ఊఁ" అని మాత్రమే అన్నాడు. తరువాత నేను కొన్ని ప్రశ్నలు వేశాను—[illegible] కాని [illegible] పడ్డాకైనా, మెల్లగానే కబుర్లలోకి దింపుదామని. కాని, ఆయన నా ప్రశ్నలన్నిటికీ పొడి జవాబులే ఇచ్చి, ఇంటిముందు బాదం చెట్టు ఆకులు లెక్కపెడుతూ నిలబడి, తరువాత లోపలికి చక్కాపోయాడు. ఈయన ప్రవర్తన నా ఆశ్చర్యాన్ని మరింత పెంచింది. ఈ సమస్య సమాధానానికి కూడా మా చెల్లెలు దగ్గరకే వెళ్ళాను. "వీరు సంగీతం మొదలెట్టినప్పటినుంచి ఆయన అలా మారిపోయారన్నయ్యా! ఇదివర కెంత సరదాగా కబుర్లు చెప్పేవారు. పిల్లల్ని కూడా అస్తమానూ చేరదీస్తూ ఉండేవారు. ఇప్పుడు పిల్లలు దగ్గర కెళ్ళినా మాట్లాడడం లేదు. అటు ఆయన భార్య కూడా ఈమధ్యన రోజూ ఏదోవిధంగా గిల్లి కజ్జా పెడుతోంది" అని చెప్పింది వర్ధని.

రాజగోపాలం తొమ్మిదింటికి వచ్చాడు. వెంటనే భోజనాలకు కూర్చున్నాం. నే నడగకుండానే తనే తాము ఏర్పాటు చేసిన సభల గూర్చి అంత భారమూ తనమీదనే ఎలా ఉన్నదీ మొదలైన వివరాలన్నీ ఏకరువు పెట్టడం మొదలు పెట్టాడు. భోజనాలయ్యాయి. నాకు అతని కబుర్లు వినే ఓపిక లేదు. నిద్ర కళ్ళలో కూరుకు వస్తోంది. అయినా రాజగోపాలం నన్ను విడిచిపెట్టడం లేదు. తన గొడవ చెప్పుకుపోతున్నాడు. ఊఁ కొట్టాన్నే నెప్పుడో నిద్రలోకి జారిపోయాను.

మర్నాడు నేను ఊళ్ళో నా పని చూసుకుందుకు వెళ్ళాను. సాయంత్రం ఇంటికి వచ్చేసరికి మా చెల్లెలు నాకోసం ఎదురు చూస్తూ ఉంది. "నాకు సభకు వెళ్ళాలని ఉందన్నయ్యా! ఆయన ఎప్పుడో వెళ్ళిపోయారు. మనం త్వరగా భోంచేసి వెళ్దాం" అంది. అలాగే భోంచేసి, మా చెల్లెలూ, పిల్లలతోబాటు గానసభలు జరిగే చోటికి వెళ్ళాను. రాజగోపాలం హడావుడిగా అటూ ఇటూ తిరుగుతున్నాడు. మరి కొంతసేపటికి గానసభ ప్రారంభమయింది. అందరం నిశ్శబ్దంగా వింటున్నాము. సంగీతం అంటే ఇంత అభిమానం పొంగివచ్చిన రాజగోపాలం ఇప్పుడేమి చేస్తున్నాడో అని చూశాను. అతను ఐదు నిమిషాలు కూడా కుదురుగా కూర్చోడం లేదే! అటూ ఇటూ పరుగెత్తుతున్నాడు. ఎవళ్ళ చెవుల్లోనో ఏదో చెపుతున్నాడు. సభ బయటికి మాటిమాటికీ పోయి వస్తున్నాడు. గాయకులు పాట పాటకీ విశ్రాంతి తీసుకునే సభ్యు

యంలో సోడాలందిస్తున్నాడు. అతను ఒక్క కీర్తనైనా సాంతం విన్నట్లు నాకు తోచలేదు. గాన సభ పూర్తిఅయింది. రాజగోపాలం వేదిక ఎక్కి గాయకునీ, సహకార వాద్యగాళ్ళనుగూర్చి నాలుగు ముక్కలు చెప్పి, తరువాత సంగీతం గురించి బ్రహ్మాండమైన ఉపన్యాసం దంచేశాడు. తీరా ఆ ఉపన్యాసంలో ఉపోద్ఘాతం నేను ముందురోజున విన్నదే. 'పశువూ బ్రతుకుతోంది. మనమూ బ్రతుకుతున్నాం. శిశుర్వేత్తి పశుర్వేత్తి-' వగైరాలన్నీ తిరిగి వినిపించాయి. అదంతా ఇక్కడ వ్రాయబోవడంలేదు- కనీసం ఆరు పేజీలైనా పట్టుతుంది కాబట్టి. ఉపన్యాసం అవగానే ఆశ్చర్యంతో కొయ్యబారిపోయిన సభికులందరూ తిరిగి తేరుకొని చప్పట్లు కొట్టారు. తరువాత ఒకరిద్దరు పెద్దమనుషులు—అందులో నా దగ్గర ఐదు రూపాయలు గుంజిన ఆయన కూడా ఉన్నారు—మా రాజగోపాలం సంగీత కళకు చేస్తున్న అపారకృషిని ప్రశంసించి, తరువాత తమ కార్యకలాపాలను గూర్చి చిన్న నివేదిక వినిపించారు. ఈ లోపుగా రాజగోపాలం మరొక పెద్దమనిషిని వేదిక దగ్గరకు తీసుకువచ్చాడు. "వీరు రామారావుగారు. మా ఆఫీసరు. సంగీతంపట్ల చాలా అభిమానం కలవారు. స్వయంగా చక్కని సంగీతం వినిపించగలవారు. ఎప్పుడో వీరి సంగీతం అందరూ వినే అవకాశం లభిస్తుందని ఆశిస్తున్నాను" అని ఆయనను పరిచయంచేసి ఐదు నిమిషాల మాట్లాడమని సభికులందరి తరఫునా ఆయనను అభ్యర్థించాడు. రామారావుగారు తడుముకుంటూ, భయాన్ని కప్పిపుచ్చేందుకు మధ్యలో అర్థంలేని నవ్వునవ్వుతూ, ప్రతి రెండు మాటలకీ ఒక ఇంగ్లీషు మాట దొర్లిస్తూ, పది నిమిషాలకు సభికులపై కరుణించారు. ఎవరు కొట్టినా కొట్టకపోయినా రాజగోపాలరావు మాత్రం గట్టిగా చప్పట్లు కొట్టాడు. జనం అందరూ లేచారు. రాజగోపాలం మాత్రం ఇంకా రామారావుగారితో ఏదో మాట్లాడుతూ ఉన్నాడు. అతనికోసం వేచి కూర్చోక నేనూ, మా చెల్లెలూ, పిల్లలతో ఇంటి దారి పట్టాం.

మర్నాడు నేను మా ఊరు తిరిగి వచ్చేశాను. మళ్ళీ ఐదారు నెలలకి కాని నాకు గుంటూరు వెళ్ళడం పడలేదు. వర్ధని వాళ్ళ యింటిని సమీపిస్తూ చెవులు గింగురుమనిపించే సంగీతంకోసం సిద్ధమయ్యాను. కాని, అలాంటిదేమీ వినిపించలేదు. ఒకవేళ రాజగోపాలం ఇంటి వద్ద లేడేమోననుకున్నాను. కాని, గుమ్మంలో అడుగు పెట్టగానే అతనే ఎదురయ్యాడు. "ఏమిటి, ఎక్కడికో బయలుదేరుతున్నట్లున్నావే?" అన్నాను నేను. "అవును. ఈ వేళ ఏదో పండితయ్య హాలులో గడియారం వేంకటశాస్త్రిగారి ఉపన్యాసం ఉంది. మీరు కూడా వస్తారేమిటి, కలిసి వెళ్దాం" అన్నాడు అతను. "ఉపన్యాసం వినదగ్గదే కాని ఇప్పుడే ప్రయాణంచేసి వచ్చాను కదా, బడలికగా ఉంది" అని చెప్పాను. "అయితే విశ్రాంతి తీసుకోండి. మరి నేను వెళ్ళి వస్తాను. ముందు కొంచెం ఏర్పాట్లు కూడా చూడాలి" అంటూ వెళ్ళిపోయాడు.

వర్ధని వచ్చింది. కాళ్ళు కడుగుకుందుకు నీళ్ళిచ్చి కుశలప్రశ్నలు వేసింది. తరువాత ఆమె ఇచ్చిన కాఫీ త్రాగుతూ "అయితే వర్ధనీ! మీ ఆయన సంగీతంలో ఎంతవరకూ వచ్చాడు?" అని అడిగాను.

"మానేసి చాలా రోజు లయిందన్నయ్యా!" అని చెప్పింది వర్ధని.

"అదేం?"

"సంగీతం అంటే అభిమానంకల ఆ ఆఫీసరు చాలాకాలం ఉంటాడనుకున్నారు ఈయన. తీరా ఆయన వచ్చిన మూడు నెలలకే ట్రాన్స్ఫరు అయిపోయాడు."

నేను వర్ధని మొగంలోకి చూశాను. "అయితే - ఈ కొత్త ఆఫీసరుకు సాహిత్యం మీద ఎక్కువ అభిమానం లేదు కదా!"

"అది నేరే చెప్పావేమిటి అన్నయ్యా! ఆయన పద్యాలు కూడా రాస్తాడట" అని నవ్వింది వర్ధని.

ఏమైనా రాజగోపాలం 'సంగీతం మానివేయడం చాలా మంచిదే అయిందని చెప్పింది వర్ధని. ఇప్పుడు ఇంటివారితో పేచీ ఏమీ లేదట. వాళ్లు వెనకటిలా ఎంతో ప్రేమగా ఉంటున్నారట. అదీకాక రాజగోపాలరావు సంగీతం మాని వేశాడని తెలియగానే ఇరుగు పొరుగు అందరూ అతనికో చిన్న తేనీటి విందు ఇచ్చారట కూడా.